అక్షర విజేత
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :51 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 23 ఆదివారం నవంబర్ 2025

## పత్తి, మొక్కజొన్న రైతుల సమస్యలపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

**-ధరల స్థిరీకరణ నిధితో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు**

**-రంగుమారిన పత్తిని కూడా కొనాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**


**-కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచన**

రాష్ట్రంలో అరటి, పత్తి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ధరల పతనం, కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాయలసీమ అరటి రైతులు, రాష్ట్రవ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న రైతులు నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి**

రాయలసీమలో సుమారు 40 వేల హెక్టార్లలో పండుతున్న అరటికి సరైన ధర లభించకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిసెంబరు మొదటి వారం నుంచి ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, అప్పటివరకు రైతులను నష్టపోనివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు.

2



## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు
# కొత్త ఛైర్మన్లు

**-ఆంధ్రప్రదేశ్‌లో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ**

**-వివిధ సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు ప్రాధాన్యత -పలు అభివృద్ధి, సంక్షేమ సంస్థలకు కొత్త సారథులు**

ఆంధ్రప్రదేశ్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు మొత్తం 11 సంస్థలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.

2



## తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో
# అంతటి చైతన్యవంతులు: రేవంత్ రెడ్డి

**-అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి**

**-తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య**

తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు. అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు.



తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.



2

# రైతులకు అన్యాయం జరగనివ్వం..

**- సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ**

**-సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమైన త్రిసభ్య కమిటీ**

**-రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు**

**-రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ**

# వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

## కఠిన చర్యలకు ఆదేశం

**-కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం**

**-కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి**

**-రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ**

**-బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం**

**-ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక**



2

## ఇక్కడ కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత
# మరెక్కడా కనిపించవు:

## - ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**-2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్న ఉప రాష్ట్రపతి**

**-శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘమని ప్రశంస**

**-ప్రధాని మోదీ వల్లే భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందన్న సీపీ రాధాకృష్ణన్**

**-సత్యసాయి సిద్ధాంతాలను ప్రపంచానికి అందించే బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులే**

**-డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని పిలుపు**

శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్-1 స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో నేటి పట్టభద్రులు కీలక భాగస్వాములు కానున్నారని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో గత మూడు రోజులుగా దేశంలోని అత్యున్నత స్థాయి ప్రముఖులు పాల్గొనడం, బాబా ఎంతటి శక్తిమంతులో తెలియజేస్తోందన్నారు.

ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి విద్యాసంస్థల్లో కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత మరే యూనివర్శిటీలోనూ కనిపించవు. స్నాతకోత్సవంలో విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణతో నేలపై కూర్చోవడం నన్ను ఆశ్చర్యపరిచింది.

2



## ధైర్యం, త్యాగం, ఆధ్యాత్మికతకు
# రాయలసీమ ప్రతీక

**-పుట్టపర్తి శ్రీ సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్**

**-విలువలతో కూడిన విద్యను అందించడం వర్సిటీ ప్రత్యేకత అని కొనియాడిన మంత్రి**

**-'లవ్ ఆల్, సర్వ్ ఆల్' అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపు**

**-ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**

విలువలతో కూడిన విద్యను అందించడమే శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని, ఇదొక ఆధునిక గురుకులం అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసించారు. రాయలసీమ గడ్డ ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవ కార్యక్రమం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

**బాబా ప్రేమ, కరుణకు నిలయం ప్రశాంతి నిలయం**

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని లోకేశ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన అందించిన సేవలు దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం చేరాయి. ఎన్నో గ్రామాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా, లక్షలాది మందికి దైవిక అనుభూతిని పంచారు" అని లోకేశ్ గుర్తుచేశారు.

2



# ధైర్యం, త్యాగం, ఆధ్యాత్మికతకు రాయలసీమ ప్రతీక

**రాయలసీమ ధైర్యానికి ప్రతీక**

రాయలసీమ పవిత్ర భూమి అని, ఈ నేల ధైర్యం, నిరాడంబరత, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి అన్నారు. "ప్రపంచానికి ఆధ్యాత్మిక కిరణంగా నిలిచిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఈ గడ్డపైనే జన్మించారు. ఆయన దార్శనికత, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాకుండా యావత్ ప్రపంచానికే మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం వంటి గుణాలు నిండి ఉన్నాయి" అని వివరించారు.

ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిలువుటద్దమని, ఇదొక ఆధునిక గురుకులమని కొనియాడారు. ఇక్కడి విద్యార్థులు కేవలం అర్హతలతో కాకుండా ఉన్నతమైన వ్యక్తిత్వంతో పట్టభద్రులు అవుతున్నారని, కేవలం నైపుణ్యంతో కాకుండా ఒక ప్రయోజనంతో పనిచేసే వృత్తి నిపుణులుగా ఎదుగుతున్నారని ప్రశంసించారు.

**వికసిత్ భారత్‌కు సత్యసాయి వర్సిటీ వంటి సంస్థలు అవసరం**

భారతదేశం నేడు కీలకమైన మార్పు దిశగా అడుగులు వేస్తోందని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు కేవలం మేధావులు సరిపోరని, స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ అలాంటి సంస్థలలో అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య, బహుళ రంగాలపై అవగాహన, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, క్రమశిక్షణతో కూడిన క్యాంపస్ జీవితం ఈ సంస్థ ప్రత్యేకతలని అన్నారు. జాతీయ విద్యా విధానం-2020కి ఈ సంస్థ పూర్తిగా అనుగుణంగా నడుస్తోందని, ఇది కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదని, దేశానికి ఒక నైతిక ప్రమాణమని కొనియాడారు.

**యువత రాజకీయాల్లోకి రావాలి**

ఈ సందర్భంగా పట్టభద్రులకు మంత్రి లోకేశ్ ప్రత్యేక సందేశం ఇచ్చారు. "మీరు కేవలం డిగ్రీతో ప్రపంచంలోకి అడుగుపెట్టడం లేదు. బాబా ప్రేమ, దైవానుగ్రహం, రాయలసీమ నిజాయతీ, మీ గురువుల నమ్మకం, భారతదేశ ఆకాంక్షలను మీ భుజాలపై మోసుకెళ్తున్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా బాబా ప్రవచించిన 'లవ్ ఆల్, సర్వ్ ఆల్', 'హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్' అనే సూక్తులను జీవితంలో భాగం చేసుకోవాలి. మీరు ఎప్పటికీ ఈ పవిత్ర విశ్వవిద్యాలయానికి రాయబారులుగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి వచ్చి బలమైన భారతదేశాన్ని నిర్మించాలని ఆయన కోరారు.

అంతకుముందు, స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సాయి కుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వివిధ కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన గ్రాడ్యుయేట్లకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ కె. చక్రవర్తి, వైస్ ఛాన్సలర్ బి. రాఘవేంద్ర ప్రసాద్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఇక్కడ కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత
# మరెక్కడా కనిపించవు

ఇంత పెద్ద ఎత్తున ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయం. ఎంతమందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది కాకుండా, ఎంతమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయడం అభినందనీయం" అని కొనియాడారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేస్తోందని రాధాకృష్ణన్ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచం చెప్పేది భారత్ వినేది, కానీ ఇప్పుడు భారత్ చెప్పేది ప్రపంచం వింటోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇన్నోవేషన్లకు కేంద్రంగా, సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా ప్రధాని మోదీ దేశాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కోవిడ్ టీకాలను మన దేశం కనుగొనడమే కాకుండా, 100కు పైగా దేశాలకు ఉచితంగా అందించిందని గుర్తుచేశారు. ఈ సహాయానికి కృతజ్ఞతగా ఒక దేశాధ్యక్షుడు ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించిన సంఘటనను ఆయన ఉదహరించారు. భారతమాత శక్తిమంతమైనదే కాదు, దయ కలిగినదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. కోవిడ్ టీకాలను వ్యాపారంగా చూడకుండా మానవతా దృక్పథంతో అందించడం వల్లే మోదీ గ్లోబల్ లీడర్‌గా ఎదిగారని స్పష్టం చేశారు.

పట్టాలు అందుకున్న విద్యార్థులే భవిష్యత్ లీడర్లని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి లోకేశ్ రాజకీయాల్లోకి రావాలని సూచించినప్పుడు విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన చూస్తే, వారిలో నాయకత్వ లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. సత్యసాయి బాబా సూత్రాలను, సిద్ధాంతాలను దేశ విదేశాలకు తీసుకెళ్లాల్సిన బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులేనని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజానికి డ్రగ్స్ అతిపెద్ద సవాలుగా మారిందని, 'నో టూ డ్రగ్స్' అంటూ యువత పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని కోరారు. మంచి ఫలితాలు సాధించాలంటే పరిశోధన (రీసెర్చ్) రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# నెల్లూరులో మంత్రి నారాయణ సమీక్ష

### - ఎల్ఆర్ఎస్, బీపీఎస్, లేఅవుట్లపై కీలక చర్చ

### .. సమీక్ష సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,



నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కార్పొరేషన్, నుడా అధికారులతో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ (బీపీఎస్) దరఖాస్తుల పరిశీలన, లేఅవుట్ల అప్రూవల్స్, నగర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు మంత్రి ఆరా తీశారు. సంబంధిత ఫైళ్లను, ప్రస్తుత స్థితిని అధికారులు మంత్రికి సమర్పించారు. జనవరి నుండి నుడా ఆదాయం%-%వ్యయాల వివరాలను నుడా వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు మంత్రి కి సమగ్రంగా వివరించారు. కావలి, కందుకూరులో ఎంఐజీ లేఅవుట్ల ద్వారా వచ్చిన ఆదాయం, భవిష్యత్ ప్రణాళికలపై కూడా సమావేశంలో చర్చలు సాగాయి. సమీక్ష అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ "మంత్రి నారాయణ సూచనలతో ముందుకు వెళుతున్నాం. "ప్రజా ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుంది. "ఎల్ఆర్ఎస్,బీపీఎస్ ద్వారా మధ్యతరగతి ప్రజలకు గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది." "అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి." "అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం మంచి అవకాశం ఇస్తోంది." "కావలి వాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించి నగర అభివృద్ధికిసహకరించాలి." నగరాభివృద్ధి, నిర్మాణ నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది.

### హనుమాన్ చాలీసా పారాయణ స్థూపం లో ఉంచే రాగిరేకు యంత్రాలను రాసిన హనుమత్ దీక్షపరులు

గుడ్లూరు,

గుడ్లూరులో హనుమాన్ దీక్షలో ఉన్న దీక్షా పరులు చెమిదిదపాడు బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో నిర్మించనున్న ఐదు కోట్ల హనుమాన్ చాలీసా పారాయణ స్థూపంలో ఉంచే రాగి రేకు యంత్రాలను వ్రాయడం జరిగింది. హనుమాన్ దీక్ష భక్తుడు శివ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి ట్రస్టు అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు ఆ యంత్రాలను గుడ్లూరులో అభయాంజనేయ స్వామి వారి వద్ద ఈరోజు జరిగిన పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి, ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం సందర్భంగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ చిన్న, హరి, హనుమాన్ దీక్ష భక్తులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. సీతారామ భక్త హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం నందు హనుమాన్ ,అయ్యప్ప దీక్ష భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందరికీ వితరణ చేశారు.





# బిపియస్ స్కీమ్ పోస్టర్ ఆవిష్కరణ

కావలి,

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో బిపిఎస్ స్కీమ్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో కలిసి పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి.ం

### శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల అడ్డగింత



కందుకూరు,

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణములో నిర్మిస్తున్న వ్యాపార సముదాయాలను కోర్టు ఆర్డర్ కు భిన్నంగా నిర్మిస్తున్నారన్న కారణంగా మాజీ శాసనసభ్యులు దివి శివరాం ,న్యాయవాది పి ఆర్ కె మురళి ఆలయ సాంప్రదాయ వాదులు అడ్డుకున్నారు..భారీగా పోలీసులు మోహరించి ఉన్నారు.

## పత్తి, మొక్కజొన్న రైతుల సమస్యలపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

రాయలసీమ అరటిని ముంబై, కలకత్తా వంటి ప్రధాన మార్కెట్లకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు తెలపగా, రవాణాకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై వ్యాపారులతో ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి, మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు**

మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి మొక్కజొన్న రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ధరల వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈసారి 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, మార్క్‌ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రయోగాత్మకంగా ఇతర ఏజెన్సీలతో కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రానున్న వర్షాల దృష్ట్యా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనలైన తేమ శాతం వంటి కారణాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సీఎం సూచనలతో స్లాట్ బుకింగ్ సమస్య పరిష్కారమైందని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లు

నియమితులైన ఛైర్మన్ల జాబితా

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్: కల్యాణం శివశ్రీనివాసరావు
ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్: సత్యనారాయణ రాజు
ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్: విక్రమ్
ఉర్దూ అకాడమీ: మౌలానా షిబిలీ
ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్: రామ్‌ప్రసాద్
పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా): మధుబాబు
స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: శంకర్‌రెడ్డి
కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ కార్పొరేషన్: మిన్నప్ప
స్టేట్ షేక్, షీక్ వెల్ఫేర్ కార్పొరేషన్: ముక్తియార్
భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: వెంకటేశ్వరరాజు
పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: వీరభద్రరావు

వివిధ సామాజిక వర్గాలు, వృత్తులు, ప్రాంతీయ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నియామకాలు జరిగాయి. పల్నాడు ప్రాంత అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి, అలాగే పలు సామాజిక వర్గాల అభ్యున్నతికి ఈ కార్పొరేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయి. నియమితులైన ఛైర్మన్లు వెంటనే బాధ్యతలు స్వీకరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నియామకాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన మరింత బలోపేతం అవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి

# వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025తో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు

# రైతులకు అన్యాయం జరగనివ్వం.

ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఈ రోజు ఉదయం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

# అది ఆడపడుచులను గెంటేసిన పార్టీ.

## - షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్".- కార్యకర్తలకు స్వేచ్ఛ ఉన్న పార్టీ కాంగ్రెస్.

## -కార్యకర్త గుట్ట రాజును కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే.

అక్షర విజేత షాద్నగర్.
ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుట్ట రాజు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాజు ఆధ్వర్యంలో నాయకులు పెద్దల సమక్షంలో మొగలిగిద్ద గ్రామంలో బి ర్ స్ కార్యకర్తలు పార్టీ లో కార్యక్రమం అది ఆడపడుచులను గెంటివేసిన పార్టీ అని.. ఆ పార్టీలో కార్యకర్తలకు విలువ ఉండదని కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని కార్యకర్తలను అక్కున చేర్చుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుట్ట రాజు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాజు ఆధ్వర్యంలో



నాయకులు పెద్దల సమక్షంలో గుట్ట రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టినరోజుకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలకు ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు కార్యకర్తకు ఉంటాయని కార్యకర్తలను గౌరవించుకుని ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు నాయకులకు విలువలేదని సొంత ఆడపడుచుని పార్టీ నుండి గెంటివేసిన పార్టీ అది అని కల్వకుంట్ల కవిత గురించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మొగిలిగిద్ద.విలేజ్ ప్రెసిడెంట్ అంబటి రాజు, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, కుమార్, రాజు, మాజీ ఎంపీటీసీ. శ్రీశైలం, దయాసాగర్, నారం రెడ్డి, పటాన్ పాషా, శ్యాంసుందర్, మల్లేష్, సురేందర్, భరత్, లడ్డు, టింకు, శేఖర్, బాలు గౌడ్, దుంపల సాయి, శివకుమార్, ఆర్ రాములు, అరుణ్, శ్రీకాంత్, వెంకటేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# వృద్ధులకు చేతికర్రతో చేయూత

## -ఉదార భావాన్ని చాటుకున్న నారన్నగారి రామ్మోహన్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:
వృద్ధాప్యంలో నడవడానికి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి చేతికర్రతో చేయూత అందించారు ఎర్రవల్లి గ్రామానికి చెందిన నారన్నగారి రామ్మోహన్ రెడ్డి ఇదేవిధంగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శనివారం గ్రామంలోని వృద్ధులకు చేతికర్రలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవచేయడంలోనే సంతృప్తి కలుగుతుందన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# టి.ఆర్.పి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా భీమగొని మహేష్ గౌడ్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యంజల్ కు చెందిన భీమగొని మహేష్ గౌడ్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న నియమించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ కి, జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ కి, ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ కి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని సంస్థగత దిశగా జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని బీసీలను రాజకీయంగా చైతన్య పరుస్తూ



రాజ్యాధికార దిశగా అడుగులు వేసే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని భీమగొని మహేష్ గౌడ్ తెలిపారు.

# గజ్వేల్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చివరి రోజున క్విజ్ వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు వైస్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియనా బహుమతులు అందజేశారు. లైబ్రరీ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు క్విజ్ వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినులు అందరూ ఇలాంటి పోటీలలో పాల్గొని తమ ప్రతిభ మెరుగుపరచుకోవాలని ఆమె విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డా ఆవులపాటి వేణు, సీనియర్ అధ్యాపకులు కస్తూరి భాయి, డా. సుజాత పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.



## దేవరకొండ పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం, పద్మశాలి మహిళా సంఘం సమ్మేళనం...



అక్షర విజేత దేవరకొండ రూరల్
దేవరకొండ నూతన పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం, పద్మశాలి మహిళా సంఘం ప్రమాణ స్వీకారం సందర్భంగా గౌరవ సలహాదారులను శాలువ, మెమంటోతో సత్కరించినారు. ఈ సందర్భంగా సలహాదారు అంకం చంద్రమౌళి మాట్లాడుతూ నూతనముగా ఎన్నిక కాబడిన పద్మశాలి వివిధ సంఘాల వారు ఐకమత్యంతో ముందుకు నడచి పద్మశాలి యువతకు మార్గదర్శిగా వ్యవహరించి వారి అభ్యున్నతి పాటుపడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి అన్ని సంఘాల పెద్దలు పాలుగోన్నారు.

## చట్టబద్ధత గల రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి....



అక్షర విజేత దేవరకొండ రూరల్
సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ నేరడు గోమ్ము మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందించారు అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పుడు పార్టీపరమైనటువంటి రిజర్వేషన్ కల్పిస్తామని అనడం సమంజసం కాదు అన్నారు తప్పకుండా రాజకీయ రంగాల్లో చట్టబద్ధత రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు జరపాలని లేనియెడల బీసీలను మరోసారి మోసం చేసినట్లే అవుతుందని అఖిలపక్ష పార్టీలతో ఢిల్లీలో కేంద్రాన్ని కలిసి నైన్త్ షెడ్యూల్లో చేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు పెద్దయ్య, కుంభం బాలచందర్ గౌడ్, రెడ్డి యాదయ్య, రెడ్డి కోటేశ్వరరావు, కోనేటి రాము, పల్సా శ్రీనివాస్ గౌడ్, కాసాని ఇదయ్య గౌడ్, లింగం, పులి మైసయ్య, కొత్తపల్లి పర్వతాలు, కొత్తపల్లి చిన్నయ్య, పిట్టల ముత్యాలు, గుద్దేటి నరసింహ, చింతకుంట్ల లింగయ్య, నంద్యాల రవి, తదితరులు పాల్గొన్నారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..





అక్షర విజేత/పరకాల ప్రతినిధి
పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవీలే వివిధ కారణాలతో మృతి చెందిన జన్ను కాంతమ్మ, అన్వరి బేగం,బూర నరేష్,వడ్డేపల్లి మహాలక్ష్మి,పాలకాల లక్ష్మీ,దోణపాటి విజయ శివాజీ రెడ్డి,పానకాని అనూష, గట్టు మొగిలి,బొచ్చు రాజయ్య,నాగెల్లి ఆనందం, తనుగుల ప్రభాకర్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి చేశారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందచేశారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఆరోగ్య విద్యలో ఫార్మాసిస్ట్ కీలక పాత్ర పోషిస్తుంది...



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి
సమాజ ఆరోగ్య విద్యలో ఫార్మాసిస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వికాస్ కాలేజీ ఫార్మసి సైన్సెస్ చైర్మన్ కె.రాందాస్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐపిఏ లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నవంబర్ 17 నుండి 22 వరకు ప్రపంచ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా కొత్త బస్టాండ్ నుండి మెడికల్ కాలేజీ వరకు ఫార్మసీ విద్యార్థులతో ర్యాలీ ద్వారా అవగాహన కలిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ వ్యాప్తంగా ఫార్మసిస్ట్ వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కరోనా తరువాత ఫార్మసిస్ట్ విలువలు పెరిగాయని తెలిపారు. అంటు వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో ,సమాజ ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్ట్ పాత్ర అత్యంత కీలకంగా పెరుగుతుందన్నారు. ఆరోగ్య వ్యవస్థలో స్వీయ ఔషధ వినియోగం,తప్పు మందుల వినియోగం పట్ల సమస్యలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫార్మసిస్ట్ ప్రజలకు సరైన మందుల వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజా ఆరోగ్య రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఫార్మసిస్ట్ ప్రజా ఆరోగ్య లక్షణాలు ముందు వరుసలో నిలిచి సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆడెపు రమేష్,డాక్టర్ స్వరూప, పరిపాలన అధికారి దేవులపల్లి వినయ్ కుమార్, నీలమ్మ,భవాని, తులసి,నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ పై అవగాహన సదస్సు.

## -జిల్లా ల్వేల్ పోలీస్ అధికారి రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్.



అక్షర విజేత,బోథ్.
ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు, డా,భీంరావ్ సమక్షంలో, 108 సిబ్బందితో సిపిర్ కార్డియో పల్మ్ నరి రిసస్కి టేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. 108 ఈ యం టీ సతీష్ వివరిస్తూ, బి యల్ ఎస్ బేసిక్ లైఫ్ సపోర్ట్ అనగా మన కళ్ళముందే ఎవరైనా కొలప్స్ అయితే సడెన్ గా గుండెపోటుతో పడిపోతే(సిపిర్)చేసి 85%కొలప్స్ అయిన వ్యక్తిని కూడా తిరిగి ప్రాణాలు రక్షించ వచ్చు అని నమూనా చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురు స్వామి, మరియు బజార్ హత్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్, సిబ్బంది, గ్రామ ప్రజలు, మరియు పీ హెచ్ సి సూర్యప్రకాష్ హెచ్ ఈ ఓ ,బజార్ హత్నూర్ మండల వాసులు, మరియు 108 సిబ్బంది, పైలెట్ నవీన్ కుమార్, మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు



# జమలాపురం ఆలయంలో భక్తులు పూజలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
ప్రముఖ దేవాలయం తెలంగాణ తిరుపతిగా కీర్తి గడించిన పుణ్యక్షేత్రం జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు అర్చకులు ప్రాతః కాల అర్చనలో భాగంగా శనివారం స్వామివారికి సర్వాంగం అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. తొలుత స్వామివారిని అమ్మవార్లను పల్లకీలో మేళ తాళాలతో ఊరేగించి నిత్య కళ్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి దీవెనలు అందించారు. మహిళలు పొంగళ్ళలు పొంగించి స్వామివారికి నివేదించారు. ఇంకా ఉప ఆలయాలను కూడా దర్శించుకుని పూజలు చేశారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,మురళీకృష్ణ, అర్చకులు సిబ్బంది, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్...



అక్షర విజేత దేవరకొండ రూరల్
దేవరకొండ సాయిరమ్య ఫంక్షన్ హాల్లో శనివారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్గా నియమితులైన కాశీనాధుని ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. నిరుపేద పద్మశాలీలకు ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు పింఛన్ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా తులిప్స్ గ్రాండ్ హొటల్.

**తుర్క యంజాల్ తులిప్స్ గ్రాండ్ కు 50 వేల జరిమానా.**

**నిల్వ మాంసం, కిచెన్ లో శుభ్రత లోపం.**






అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది తులిప్స్ గ్రాండ్ సంగతి. పెద్ద హొటల్ అని చెప్పుకుంటూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుంటూ అలాంటి శుభ్రత లేకుండా కుళ్ళిన మాంసాన్ని, ఆహారాన్ని ప్రజలకు వడ్డిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుంది. రంగారెడ్డి జిల్లా తుర్క యంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ అమరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తులిప్స్ గ్రాండ్ హొటల్ పై పిర్యాదు రావడం వల్ల హొటల్ ను మున్సిపాలిటీ సానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత శనివారం సందర్శించి కొన్ని రోజులుగా నిల్వ ఉన్న మాంసం, కిచెన్ లో శుభ్రత లోపం, తడి, పొడి చెత్తలను వేరుగా చేయడం లేదని, ప్లాస్టిక్ ను వాడుతున్నారని గమనించి 50,000/- రూపాయలు జరిమానా విధించారు.

# చోరీకి పాల్పడ్డ మహిళ అరెస్ట్



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని కుమార్ గల్లీలో తాను పనిచేస్తున్న బ్యూటీ పార్లర్ పై అంతస్తులోని ఇంటిలో చోరీలకు పాల్పడ్డ మహిళను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ఒ రఘుపతి తెలిపారు. కుమార్ గల్లిలో నివాసం ఉండే గంగా విషన్ ఇంటిలో ఈనెల 13న బెడ్ రూం లోని సేఫ్ లాకర్ లో బంగారం, నగలను ఉంచగా చోరీకి గురి అయ్యాయి. అప్పటికే ఇంటిలో నగదు చోరీకి గురి అవుతుండటంతో అనుమానంతో గంగా విషన్ తన ఇంటిలో రహస్య కెమెరాలను అమర్చాడు. అక్కడ సీసీ టీవి పుటేజీలను పరిశీలించగా గంగా విషన్ భవనంలోని మొదటి అంతస్తులోని?సౌజన్య బ్యూటీపార్లర్ లో పనిచేసే రాచకొండ హరిక, అలియాస్ గాయత్రి దొంగతనం చేసినట్లు గుర్తించారు. గత కొంత కాలంగా హరిక గంగావిషన్ కుటుంబ సభ్యులతో స్నేహం చేసింది. అదే సమయంలో ఇంటి తాళాలకు డూప్లికేట్ చేయించి దాచింది. ఇటీవల ఇంటి యాజమాని ఇంటికి తాళం వేసి వెల్లగా చోరీకి పాల్పడింది. శనివారం హారిక అలియాస్ గాయత్రిని అరెస్టు చేసి ఆమే వద్ద ఎనిమిది తులాల బంగారం, 1300 గ్రాముల వెండి,50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్హెచ్ ఓ రఘుపతి తెలిపారు.



## గ్రామపంచాయతీ రిజర్వేషన్‌లో

# అవకతవకలు

**-గత రిజర్వేషన్ ని మరలా ఎలా కేటాయించారు**

**-బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అన్యాయం చేసింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తాం**

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్**

అక్షర విజేత ఎర్రుపాలెం:
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు శనివారం స్థానిక మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గ్రామపంచాయతీ రిజర్వేషన్ ల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని, కావాలనే బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండిపడ్డారు. జిల్లా నుంచి అందుతున్న సమాచారం మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోగల 31 గ్రామపంచాయతీలకు గాను రిజర్వేషన్లు ఓసీలకు 16, ఎస్సీలకు 9,బీసీలకు 5, ఎస్టీలకు ఒక గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను కేటాయించినట్లు సమాచారం. 50% రిజర్వేషన్ తమాషా ప్రకారం 31 గ్రామ పంచాయతీలకు గాను బీసీలకు ఏడు నుండి ఎనిమిది గ్రామపంచాయతీలు కేటాయించాల్సి ఉండగా ఐదు మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని వీరయ్య ధ్వజమెత్తారు. గతంలో జమలాపురం గ్రామపంచాయతీ జనరల్ కి కేటాయించగా తిరిగి మరల కావాలని జనరల్ కేటాయించారని విమర్శించారు. గ్రామపంచాయతీలో గతంలో జనరల్ కేటాయించగా మరల జనరల్ అభ్యర్థులు కేటాయించారని ఇవన్నీ కావాలనే రిజర్వేషన్ కేటాయింపులో తమకు అనుకూలంగా మలుచుకొని ఈ విధంగా రూపొందించారనీ దుయ్య పట్టారు. తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు అవకాశం కల్పిస్తామని వరంగల్ బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల హామీ ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 42% బీసీలకు రిజర్వేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని,కొన్ని పరిణామాల దృష్ట్యా కోర్టు తీర్పు పాత పద్ధతులో 50% లోపు లోబడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోమని ప్రభుత్వానికి సూచించింది. అయితే కాంగ్రెస్ పార్టీ 42% పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ అవకాశం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మండల బీసీలకు ధమాషా ప్రకారం ఏడు నుండి ఎనిమిది గ్రామపంచాయతీలు రావలసిన కోటలో కోత కోసి ఐదు గ్రామ పంచాయతీలకు పరిమితి చేయటం అన్యాయమని ఆక్షేపించారు.బీసీలకు అనుకూలంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ మండలములో బీసీలకు ఎందుకు అన్యాయం చేస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.బీసీ రిజర్వేషన్లు అధికారుల నిర్లక్ష్యమా? తప్పిదమా?ఒకసారి పరిశీలించాలని,కావాలనే చేశారా లేక ఎక్కడైనా పొరపాటు జరిగిందో అధికారులు మరొకసారి మండల గ్రామ పంచాయతీ రిజర్వేషన్ పై పునఃశ్చరణ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు రావాల్సిన కోట ప్రకారం రిజర్వేషన్ కల్పించకపోతే బీసీలకు జరిగిన అన్యాయంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందర్నీ కలుపుకొని న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అబద్దాలతోనే కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్‌కి సర్పంచ్ ఎన్నికలో తగురీతిలో బుద్ధిచెప్పాలి.

**-జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
కేవలం అబద్దాలతోనే కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తగురీతిలో బుద్ధిచెప్పాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అద్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ తమకిచ్చిన హామీలను గుర్తు చేసుకొని సమాధానం చెప్పడానికి ఇదే సరైన సమయమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం ద్వారా దశలవారీగా ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయల సాయం అందించడానికి కృషి చేసిందని, నాడు అందరికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన కాంగ్రెస్ ఒక్క కుటుంబానికి కూడా సాయం చేయలేదని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట అన్ని దళిత కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక చేయూత అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మరిచిపోయారని దుయ్యబట్టారు. కేసీఆర్ కిట్, అమ్మఒడి తదితర పథకాలను రద్దు చేసారని, గర్భిణిలు, పిల్లల పౌష్టికాహారం పథకానికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఉద్యోగులు పిఆర్సీ, ఆరు పెండింగ్ డిఎలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అడిగితే వారిని ప్రజా వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్ పాలనలో గాడిలోపడిన వ్యవసాయ రంగం, కాంగ్రెస్ పాలనలో మళ్లీ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎన్నికల కోసం చీరలు పంచడం తిరిగి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికలలో కీలెరిగి వాతలు పెడితే కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన మోసం ఏమిటో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కృపేష్ , జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దేరంగుల నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచులు కాలె గణేష్, బల్వంత్ రెడ్డి, యాదగిరి, బీరప్ప, దానయ్య గౌడ్, మాజీ ఎంపిటిసిలు అచ్చన శంకర్, రవీందర్, మైసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ.ప్రత్యేక అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్...

















అక్షర విజేత దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నేడు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా
నికి పట్టణ పద్మశాలి సంఘం ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు.

కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రముఖ గాంధేయవాది, తెలంగాణ స్వాప్నికుడు స్వర్గీయ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల శ్రీశైలం దేవస్థాన బోర్డు మెంబర్‌గా నియమితులైన చిలువేరు కాశీనాథ్ ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...దేవరకొండ పట్టణంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి సమాజం ఐక్యంగా ఉండాలని. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి సహజసిద్ధమని ఆయన పేర్కొన్నారు.మార్కండేయ దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మాణం, ఆలయ అభివృద్ధి వంటి పనులను గతంలో తానే స్వయంగా ముందుండి చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, పాతరామలయం అభివృద్ధికి ప్రహరీగోడ, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం, భవిష్యత్తులో కూడా పద్మశాలీల అభ్యర్థనలకు అనుగుణంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పద్మశాలి సంఘం తరుపున భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.అర్హత కలిగిన నిరుపేద పద్మశాలి కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

వృద్ధాప్యంలో ఉన్న పద్మశాలి వృద్ధులకు పింఛన్లు అందించడం తమ ప్రజా ప్రభుత్వ బాధ్యత అని హామీ ఇచ్చారు. పట్టణంలో అన్ని సౌకర్యాలతో కూడిన పద్మశాలి కులానికి చెందిన భవన నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తామని, ప్రజల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి పద్మశాలి సంఘం అండగా నిలవాలని ఎమ్మెల్యే గారు కోరారు.కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, జాతీయ మహిళా అధ్యక్షులు వనం దుస్వంతల, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్, ఇడెం రవి, చేరిపల్లి బాలరాజు, గుర్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనని సెషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో గల జనని సెషన్ ను డిఎంహెచ్వో డా.రాజశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం నిర్వహించే ఔట్రీచ్ జననీ సెషన్ల కార్యక్రంలో భాగంగా చంద్రశేఖర్ నగర్ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి వ్యాక్సిన్ల నాణ్యతను ఐస్ ప్యాక్లను పరిశీలించారు. రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి చిన్నారి టీకాలు 100 శాతం పూర్తిచేయాలని, అర్హులై ఉండి ఇంకా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని వారిని పేరుపేరునా పరిశీలించి పర్యవేక్షించి టీకాలు ఇవ్వాలని కోరారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో రికార్డులను రిపోర్టులను హాజరు పట్టికను పరిశీలించి మాతా శిశు ఆరోగ్య సేవలను అందరికీ అందేలా చూస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా అసంక్రమిక వ్యాధులను నిరంతరం పరీక్షిస్తూ చికిత్స అందించాలని తెలిపారు. పిఎస్సి ల వారిగా కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శిఖర, ఏఎన్ఎం సావిత్రి, ఆశా కార్యకర్తలు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలన్నీ సాధించుకుంటాం

**-టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**





అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలన్నీ సాధించుకుంటామని ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సూచించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన టీఎన్జీవో మెగా సభ్యత నమోదు కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడారు. ఉద్యోగులందరికీ సహాయ సహకారాల వలన నేడు ప్రభుత్వంతో ఉద్యోగుల సమస్యలు ఒకటొకటిగా పరిష్కారం చేసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రతినెల 700 కోట్ల రూపాయల ఉద్యోగుల పెండింగ్ బిల్లులు పాస్ అవుతున్నాయని, దీనికి మనందరం ఐకమత్యంగా ఉండడమే నిదర్శమని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల కోసం, నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు సుమన్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ సంఘం యొక్క ఔన్నత్యం పెంచుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కేంద్ర కార్యవర్గ సభ్యులు మచ్చకూరి సతీష్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, కోశాధికారి దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు అతిక్, సునీత, మంజుల, శ్రీనివాస్, మాణిక్యం, జాఫర్ హుస్సేన్, శ్రీవేణి ,పద్మ, విజయలక్ష్మి, అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, ప్రవీణ్ రాజ్, సూర్య ప్రకాష్, రాజశేఖర్, మారుతి విశాల్, సాయిలు, శ్రీనివాస్, సతీష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**- కాలుర్ శివారులో పార్కింగ్ వద్ద పట్టుకున్న పోలీసులు**





అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రం శివారులో దాదాపు 29 టన్నుల పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని రూరల్ పోలీస్ స్టేషన్ కు లారీని తరలించారు. నిర్మల్ జిల్లా చించోలి మాజిద్ అనే రైస్ మిల్లర్ నుండి నిజామాబాద్ కు తరలిస్తున్న క్రమంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు విశ్వసనీయంగా సమాచారం అందడంతో ఈ మేరకు దాడులు చేయగా రైస్ మిల్లులకు అడ్డా ఐనా కాలూరు రోడ్డులో గల పార్కింగ్ వద్ద నిలిచి ఉన్న 29టన్నుల లారీని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించండి

**- భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి**

అక్షర విజేత చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. 2016లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ, ఇప్పటికీ వీటికి పక్కా భవనాలు నిర్మించక అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించిన ప్రభుత్వం, చేవెళ్లలో మాత్రం నిర్లక్ష్యం వహించడం ఆశ్చర్యకరమని అనంతరెడ్డి ప్రశ్నించారు. అద్దె భవనాల్లో కనీస విద్యా%-%వసతి సౌకర్యాలు లేక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురుకులాల అభివృద్ధిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీర శ్రీనివాస్ పెద్దోళ్ల మహేందర్ పత్తి సత్యనారాయణ బండారి చంద్రశేఖర్ రెడ్డి అల్లాడ అభిశేఖర్ రెడ్డి.

## ఈనెల 26న అయ్యప్ప స్వామివిగ్రహప్రతిష్టాపన

అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:

నర్సాపూర్ - హైదరాబాద్ ప్రధాన రహదారి లో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి దేవాలయం లో ఈ నెల 26 న అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుందని ఆది పరా శక్తి అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం నాడు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల తీరును చైర్మన్ అశోక్ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్వామివారి ప్రతిష్టాపన రోజున భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి సేవలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆది పరా శక్తి అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ కోరారు.



# మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా ఇందిరమ్మ చీరల పంపిణీ

## -రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి






అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిజామాబాద్ కలెక్టరేట్ లో అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులు ఈ వేడుకలో భాగస్వాములు కాగా, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా మహిళలకు లాంచనంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంతో ఆకర్షణీయంగా, నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేయడం పట్ల మహిళలు, మహిళా సమాఖ్య ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక, సామాజిక ప్రగతిని చాటాలని పిలుపునిచ్చారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను తయారు చేయించిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం చీరలను అందించారని ఆక్షేపించారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా,తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం అన్ని జిల్లాలకు సరిపడా చీరలను పంపించిందని, అవసరమైన పక్షంలో జిల్లాకు మరిన్ని చీరలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, అర్హులైన ఏ ఒక్కరు మినహాయించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల వైపు పిల్లలు పెడదారి పట్టకుండా కాపాడుకోవాలని, నిపుణులైన ఉపాధ్యాయులు, మెరుగుపడిన సదుపాయాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని హితవు పలికారు. మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని, రసాయనిక మందులు వినియోగించకుండా సేంద్రీయ పద్ధతిలో పందిరి కూరగాయల సాగు వంటివి చేపట్టేందుకు ముందుకు వచ్చే మహిళా సఘాలు, సమాఖ్యలకు ప్రభుత్వపరంగా మరింత ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా ఉన్నతి ,తెలంగాణ ప్రగతి పేరిట 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, పట్టణ ప్రాంతాలలో మార్చి 1వ తేదీ నుండి వారం రోజుల పాటు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. వడ్డీ లేని రుణాలను అందించడమే కాకుండా,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాయితీపై రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తోందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు సమిష్టిగా ఉంటూ తమ వ్యాపార కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని, తద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆచరణలో నిరూపితం చేయాలని పిలుపునిచారు. ఇదిలాఉండగా, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ఎంతో నాణ్యతతో కూడుకుని ఉన్నాయని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డిలు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పనికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిన మహిళా కనిపించడం లేదు

### -భర్త బోగది మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు



అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి

వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన పల్లె అరుంధతి అనే మహిళ కనిపించడం లేదని గోపాల్పేట పోలీస్ స్టేషన్ లో శనివారం భర్త ఫిర్యాదు చేయడం జరిగింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ వివరాల ప్రకారం గోపాల్పేట మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన భోగది మహేష్ (28) పల్లె అరుంధతిని 2019లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే పల్లె అరుంధతి గత ఐదు నెలల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల ముందు గల సాయి మెస్ నందు పనిచేస్తున్నది ప్రతిరోజు ఉదయం వనపర్తికి వెళ్లి పని చేసిన అనంతరం తిరిగి ఏదుట్ల గ్రామం కు వస్తూ ఉండేది 21-11-2025 రోజున ఉదయం 7 గంటలకు పనికి వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు దీంతో భర్త భోగది మహేష్ చుట్టుప్రక్కల మొత్తం వెతికిన తన భార్య కనిపించడం లేదని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం అయినదని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

# ఎన్ సి సి ఏ సర్టిఫికెట్లు పంపిణీ

కందుకూరు, జిల్లా పరిషత్ కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల నందు 2023- 25 ఎన్ సి సి డిపార్ట్మెంట్ కు సంబంధించి' %బూ% 'సర్టిఫికెట్ పంపిణీ విజయవంతంగా జరిగింది. కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల నందు ఎన్ సి సి డిపార్ట్మెంట్ 1965 నుండి విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఎన్నో వేల మంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి ఎన్ సి సి'%బూ% 'సర్టిఫికెట్ పొంది ఉన్నారు. ఇక్కడ ఎన్ సి సి డిపార్ట్మెంట్ 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. 2023- 25 బ్యాచ్ కి సంబంధించి 37 మంది కాడేట్స్ పరీక్షకు హాజరవడం జరిగింది 37 మందిలో 37 మంది' %బూ%' %బూ% గ్రేడ్ తో పాసయ్యారని హెడ్మాస్టర్ ఎం. నరసింహమూర్తి తెలియజేయడం జరిగింది .ఈ బహుకరణకు 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు నుండి హవాల్దర్ జస్పాల్ సింగ్ హాజరైనారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి ఎన్ సి సి కేర్ టేకర డబ్బుగొట్టు సుధాకర్ రావు .పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్. ఎం రమణయ్య. పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ చిత్తారు వెంకటేశ్వర్లు. పాఠశాల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు అసిస్టెంట్ ఎన్ సి సి ఆఫీసర్ సుబ్రహ్మణ్యం గారు పాసైన ఎన్సిసి విద్యార్థులను అభినందించడం జరిగింది

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

### -కాంగ్రెసు పాలనలో తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది

### - కార్మిక శాఖ మంత్రి వివేక్



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సమీకృత కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,జిల్లా కలెక్టర్ హైమావతి ఈ సందర్భంగా మంత్రి వివేక్ వేంకట స్వామి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని, కావున శనివారం రోజున గజ్వేల్ నియోజకవర్గం లో చీరాల పంపిణీ ప్రారంభించామన్నారు. బిఆర్ ఎస్ హయాం లో బతుకమ్మ చీరల పంపిణీ అని గుజరాత్ నుండి చీరలు తెప్పించారు. మహిళలు ఆ చీరలు కట్టుకునే వారు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను చూసి మహిళలు సంతోషపడుతున్నారు తెలంగాణ లోనే పద్మశాలి లతో తయారు చేయబడిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మహిళా శక్తి పెంచాలనే ఉద్దేశ్యం తో రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో 600 కోట్లతో మహిళలకు బ్యాంక్ లింకేజ్ చేశారన్నారు. మహిళలు 28 కోట్ల రూపాలతో మహిళా రుణాలు మిత్తి లేని ఇస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లాలో 74 వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందన్నారు.




# సైన్స్ ఫెయిర్ సృజనాత్మక శక్తిని పెంచుతుంది

### -ఎం ఇ ఓ తారాసింగ్

అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:

సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచుతుందని

నర్సాపూర్ మండల విద్యాధికారి తారా సింగ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని అక్షర స్కూల్లో సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి తారా సింగ్ పాల్గొనగా స్కూల్ డైరెక్టర్ నల్లగండ్ల అశోక్ కుమార్, ప్రిన్సిపల్ స్రవంతి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూఈ సాంకేతిక యుగంలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ సృజనాత్మక శక్తిని పెంచుతుందని విద్యార్థులు ఇలాంటి సైన్స్ పేర్లలో పాల్గొనడం వల్ల భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఇంత ఘనంగా నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ ని టీచర్స్ ని విద్యార్థులని మండల విద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

### -కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధిసంక్షేమం

### - పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్ పల్లి మండలంలోని బర్దిపూర్, ధర్మారం నడిపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు.శనివారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయం దండగ??సన్న వడ్లను వేయరాదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులు అభివృద్ధి చేసి, రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. రాంపూర్ గ్రామానికి ఇప్పటివరకు 12 కోట్ల నిధులు కేటాయించానని, పనులు కూడా చివరి దశలో అన్న గుర్తు చేశారు. ఆరేపల్లి గ్రామంలో అంగన్వాడి భవననికి శంకుస్థాపన చేసి, బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు లోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు,రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరా శక్తి క్యాంటీన్లు,సోలార్ ప్లాంట్లు,బస్సులు,వంటివి ఇచ్చామని అన్నారు. మహిళా సంఘాలు సిండికేట్ గా ఏర్పడి బస్సులను కొని ఆర్టీసీకి అద్దెకి ఇస్తే, నెల నెల డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,బోనస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ రెండు కలిసి పని చేశాయని, కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కుట్ర పన్నాయని అన్నారు. ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారాని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా,ఎంపిటిసిగా,జడ్పీటీసీగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అలాగే బర్దిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలకు ఆరోగ్య సబ్ సెంటర్లు ఉండడంవల్ల గర్భిణీలకు, వృద్ధులకు, రోగగ్రస్తులకు వెనువెంటనే చికిత్స ఉంటుందని తెలిపారు. సరైన సమయంలో వైద్యం అందుతుందని, అలాగే ఇక్కడ ఆధునిక సదుపాయాలతో పాటు ల్యాబ్ కూడా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కి పరిమితం అయిందని, కేటీఆర్ ను త్వరలో జైలుకు పంపడం ఖాయమని అన్నారు. కెసిఆర్ వారి కుటుంబం తెలంగాణను ఒకటి దొంగల దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, అమృతపూర్ గంగాధర్, కంచెటి గంగాధర్,సామ్ సన్,వాసు బాబు,ఈగ నారాయణ రెడ్డి,సతీష్ రెడ్డి,భాస్కర్,సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్‌లో తప్పుడు నమోదులు...

## పంట అమ్ముకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులు.

**అధికారులు ఇప్పటికైనా సరి చేస్తారా, లేదా?-నష్టపోతున్న రైతులకు సమాధానం ఇచ్చేది ఎవరు?.**

**తప్పుడు నమోదులు చేయడం ఎందుకు?... రైతులను ఇబ్బందులకు గురి చెయ్యడం ఎందుకు?.**



అక్షర విజేత షాద్నగర్.

పంట పొలాల్లో బోర్లు బావులు లేక నీటి ఇబ్బందితో వర్షం పై ఆధారపడి పంటలు వేసుకొని కన్న కష్టపడి పంటలు పండించి అమ్ముకుందామని వెళితే రికార్డు పరంగా ఉన్న పంట ఒకటి నీవు పండించిన పంట ఒకటి మేము వాటిని కొనలేము అని తిరస్కరిస్తే ఇక రైతుల బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. విషయంలోనికి వెళ్తే కొందుర్గు మండలం తంగేడి పల్లి గ్రామానికి చెందిన బాయికాడి ఆంజనేయులు గౌడ్ సర్వే నెంబర్ 271 లో తనకున్న ఒక ఎకరా ఐదు గుంటల భూమిలో పత్తి చేను పండించి, పండిన పంటను అమ్ముకుందామని సీసీఐ కి వెళితే అక్కడున్న రికార్డులో బాయికాడి ఆంజనేయులు మొక్కజొన్న పంట వేసినాడని చూయించడంతో సీసీఐ అధికారులు తను పండించిన పత్తి పంటను కొనడం లేదని బాయ్ కాడి ఆంజనేయులు గౌడ్ వాపోతున్నారు. కొందుర్గ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణాధికారి ఆన్లైన్లో ఎంట్రీ చేసిన ఈ పొరపాటు వల్ల తను మరియు తనతోపాటు ఎంతోమంది రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా అధికారులు రికార్డులు సరిచేసి తనకు తనతో పాటు మరికొంతమంది రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు. వర్షం పైనే ఆధారపడి కష్టపడి పండించిన పంటను తప్పుడు రికార్డులతో ఎంట్రీ చేయడం వలన తీవ్రమైన నష్టం జరుగుతుందని, ఈ నష్టానికి అధికారులు బాధ్యత వహించాలని తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాడు....

# మేము పండించిన పంటను కొనుగోలు చేసేదెవరు

**మేము పండించిన పంట ఒకటి, కొనుగోలు కేంద్రాల వెబ్ సైట్ లో చూపించేది మరొకటి**

**పంట సాగు విషయంలో గుడ్డిగా అందాధతో రాసే హక్కు వ్యవసాయ అధికారులకు ఎక్కడిది అంటున్న మండల ప్రజలు**

అక్షర విజేత గజ్వేల్ :

ఒక వైపు అతివృష్టి తో పంటలు సరిగా పండక రైతులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు రైతులు పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకుందామంటే రైతులకు పత్తి మిల్లర్లు కొనుగోలు కేంద్రాల వద్ద చుక్కలు చూపిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మర్కుక్ మండలంలోని గ్రామాల రైతులు ఒకే పంట మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తలేరు, అనేక పంటలు సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ మండల వ్యవసాయ శాఖ




అధికారులు మాత్రం ఎలాంటి క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వరి సాగు చేసే రైతులకు పత్తిసాగు రాసి, పత్తి సాగు చేసే రైతులకు కూరగాయలు పండించుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించి పండించిన పంటకు రైతులు ప్రభుత్వ మద్దతు ధరలు పొందకుండా చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మరికొందరు రైతులు వ్యవసాయ అధికారి గాని వ్యవసాయ విస్తరణ అధికారి గాని మా గ్రామానికి వచ్చింది లేదు మమ్మల్ని ఎప్పుడూ సంప్రదించలేదంటూ ఆరోపణ చేస్తున్నారు. అసలు మమ్మల్ని అడగకుండా మేము పండించే పంటలు ఎలా నిర్ధారణ చేస్తారంటూ మండల వ్యవసాయ అధికారుల మీద రైతులు మండిపడుతున్నారు

## నుడా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నెల్లూరు

నెల్లూరులో శనివారం జరిగిన నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పురపాలకశాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ , జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై సుదీర్ఘచర్చ జరిగింది. కందుకూరులో ఏర్పాటుచేసిన ఎం ఐ జి లే అవుట్, గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని, లేఅవుట్ లో మౌలిక వసతులు కూడా కల్పించలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశంలో ప్రస్తావించారు. గతంలో ప్లాట్లు కొన్నవారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అక్కడ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన ప్లాట్ల అమ్మకాల విషయంలో కొత్తగా విధివిధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. అలాగే పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ల వెడల్పు, ఇతర పనుల గురించి సమావేశంలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు.

సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అనధికార లేఅవుట్లలో స్థలాలు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, వెంటనే వాటిని క్రమబద్ధీకరించుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కందుకూరు పట్టణంలో



భారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైన చర్చించామని ఎమ్మెల్యే తెలిపారు. నుడా నుంచి విడుదలయ్యే నిధులు, వాటితో ఇంకా చేపట్టాల్సిన పనులపై సమీక్ష జరిపి ప్రణాళికలు రూపొందించామని ఆయన వెల్లడించారు. నిరంతర అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ ఎంతగానో సహకారం అందిస్తున్నారని, కందుకూరు ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టణ ప్రాంత అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.







## పుట్టినా అరగంటలోపు నుండి....

## ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠం.

**-జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం**

**- కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి, డాక్టర్ విష్ణువర్ధన్.**

అక్షర విజేత షాద్నగర్.

జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం చివరి శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కే. లలితాదేవి ఆదేశానుసారం, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి నవజాత శిశువుల సంరక్షణ కార్యక్రమంలో తల్లులతో నవజాత శిశువుల సంరక్షణ గురించి తెలియజేశారు. నవజాత శిశువుల సంరక్షణ లో వెచ్చదనం అందించడం, పొడిగా ఉంచడం సున్నితమైన స్పర్శ ఇవ్వడం సరైన నిద్ర పద్ధతులను అనుసరించడం శిశువును శుభ్రంగా ఉంచడం మరియు వారిని సురక్షితంగా ఉంచడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలు వివరించారు. తల్లితండ్రులు తమ బిడ్డతో బంధాన్ని ఏర్పరుచుకోవడానికి మరియు శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహాయపడడానికి సరైన సంరక్షణ అవసరమని తెలియజేశారు. శిశువుల ఈ చలికాలంలో వెచ్చగా ఉంచాలని మరియు శిశువులకు సరైన దుస్తులు ధరింప చేయాలని, తద్వారా వారికి చలి వేయదని చెప్పారు. సున్నితమైన స్పర్శ శిశువును సున్నితంగా నిమరడం లేదా కంగారు కేర్ ( చర్మంతో చర్మాని అంటిపెట్టుకొని పెట్టుకోవడం) వంటి పద్ధతులు శిశువును ప్రశాంతంగా ఉంచడానికి మరియు వారి హృదయ స్పందన నియంతించడానికి సహాయపడుతారని తెలియచేశారు. శిశువు ఎల్లప్పుడూ వెనక్కి తిరిగి పడుకోబెట్టాలని ముఖ్యంగా నిద్రలో ఉన్నప్పుడు ముఖము మరియు తల తప్పకుండా చూసుకోవాలని తెలియజేశారు. శిశు శరీరాన్ని శుభ్రం చేయడానికి సాధా నీటిలో తడిపిన వెచ్చని గుడ్డను ఉపయోగించాలని, తేలిక పాటు సబ్బును ఉపయోగించినట్లయితే , అది చికాకు కలిగించకుండా చూసుకోండి అని చేతులు, కాళ్ళు, చెవుల వెనక మరియు చంకల వంటి మడతలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. శిశువు 24 గంటల నుండి 48 గంటల లోపు మలవిసర్జన చేయకపోతే శిశువుకు తగినంత పాలు అందడం లేదని అర్థం చేసుకోవాలి అని అప్పుడు వైద్యుడిని సంప్రదించాలని చెప్పారు. శిశువును పట్టుకున్నప్పుడు వేడి ద్రవాలు మరియు వేడి ఆహార పదార్థాలు తీసుకెళ్లడం ప్రమాదకరమని చెప్పారు. శిశువుకు పుట్టిన అరగంటలోపే తల్లి పాలు తాగించాలని, మరియు 6 నెలలకు వరకు తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆసుపత్రి సూపరింటెంట్ విష్ణువర్ధన్, సివిల్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎం విజయకుమార్, డాక్టర్ సెమినా నస్రిన్, డాక్టర్ ఆంజనేయులు మరియు ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు మొదలగున్న వారు పాల్గొన్నారు

## మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపిన జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, డీపీవోగా పనిచేస్తున్న శ్రీధర్ రెడ్డిని నెల్లూరు జిల్లా పరిషత్ సీఈఓగా నియమించినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు.

## నేడే బద్దిపూడిలో ఉచిత వైద్య శిబిరం

కందుకూరు,

కెవిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి 14 వ వర్ధంతి మరియు వారి కుమారుడు అనిల్ రెడ్డి (మాజీ సర్పంచ్) మొదటి వర్ధంతి సందర్భంగా ఈ నెల 23 వ తేదీ ఆదివారం ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మరియు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరవుతారని కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలియజేశారు

## పెదపట్టపుపాలెం లో కోటి సంతకాల సేకరణ

ఉలవపాడు, , నవంబర్ :-22

మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఉలవపాడు మండల, పెదపట్టపాలెం లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర నాయకులు తోట మల్లికార్జున, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, మండల నాయకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్, మండల వాలంటరీ వింగ్ అధ్యక్షుడు ఆవుల రాంబాబు, మండల నాయకులు చేజర్ల వెంకట్రామిరెడ్డి, మానం సుబ్బారావు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల చిన్న సోమయ్య, మాజీ సర్పంచ్ ఆవుల జైరామ్, పుల్ల హరిబాబు, చిన్న గోవిందు, ఆవుల అనిల్, ముత్యాలు, టి శ్రీను, టి ప్రసాద్, ఊటుకూరి వెంకటరమణయ్య, పి సునీల్, ఆవుల తిరుపతి, వి వెంకటేశ్వర్లు, ఏ విజయ్ కుమారి, వాయిల శాంతమ్మ, ఆవులు భవ్య, వాయిల రమణయ్య, గోవిందస్వామి, మండల సోషల్ మీడియా ఆలూరి మధు, పార్టీ నాయకులు అభిమానులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

## - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం

## -ఇమామ్, మౌజాన్ లకు గౌరవ వేతనం కల్పించింది చంద్రబాబే

## -ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించిన ముస్లిం పెద్దలు











కందుకూరు,

తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్ లకు 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఎమ్మెల్యే నాగేశ్వరావుని స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇమామ్, మోసాన్ లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరిచిపోనని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో కబరస్తాన్ అభివృద్ధికి 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్ లో ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సి.సి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్,షేక్ ఖాదర్బాషా, జియవుద్దిన్,సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని,గౌస్ బాషా, భాష,ఖుదుస్, సయ్యద్ జహీర్, హాఫీజ్,నాయబ్ రసూల్,షేక్ నజీర్ భాష, కాలేశా,షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా,అన్ని మసీదుల అధ్యక్షులు మరియు ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు..

# దార శ్రీనివాసులు భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు,

కందుకూరు మండలం బలిజిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు దార శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందారు. శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బలిజిపాలెం గ్రామంలో దార్ల శ్రీనివాసులు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పార్టీ నాయకులు తోకల రామకృష్ణ, ఏకాంబరం వెంకట్రావు, ఏకాంబరం నాగేశ్వరరావు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు,

జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామంలో నాగినేని కోటేశ్వరరావు తల్లి నాగినేని వెంకట సుబ్బమ్మ ఇటీవల మరణించారు. శనివారం వారి స్వగ్రామంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వెంకటసుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు..

# లేబర్ కోడ్లను నోటిపై చేయడాన్నీ వెంటనే ఉపసంహరించుకోవాలి.

## -మధ్యాహ్న భోజన పదకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు...

## - జిల్లా సిఐటియు కార్యదర్శి ,రాయళ్ల డిమాండ్..




వెలిగండ్ల, :

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లలను నోటిఫై చేయడాని జిల్లా సిఐటియు కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిఐటియు జిల్లాకార్యదర్శి రాయళ్ళ మాలకొండయ్య అన్నారు. శనివారం వెలిగండ్ల అంబేద్కర్ సెంటర్లో లేబర్ కోడ్స్ నోట్ పై చేయటంవ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ, పెట్టుబడిదారులకు ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని, మరోసారి తేట తెల్లమైందని ,కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం 29 లేబర్ కోడ్స్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని. ఈ చట్టం వల్ల ఇప్పుడున్న8 గంటలు అదనంగా మరో నాలుగు గంటలు పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని. బీహార్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయటం ద్వారా తన మనస్తత్వాన్ని బయట పెట్టుకున్నదని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై లేబర్ కోడ్లు రద్దుకు, మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని , మధ్యాహ్న భోజన కార్మికులపొట్ట కొట్టడానికి ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తుందని ఇప్పటికే జిల్లాలో పొదిలి, కనిగిరి, గిద్దలూరు, వైపాలెం, దరిశి, ఎస్ఎన్ పాడు ,మార్కాపురం ,ఒంగోలు, కొండేపి నియోజకవర్గాలలో ట్రైలుగా ప్రారంభించడానికి ఒక్కొక్క నియోజకవర్గానికి 20 స్కూల్ కి రూట్ 1,రూట్ 2 క్రింద 6 కిలోమీటర్ల లోపు పెట్టటానికి కొన్నిస్కూలు నమోదు అయ్యాయని వారన్నారు. ఇదివరలో అదా నీ స్మార్ట్ మీటర్లు ప్రభుత్వ కార్యాలయాలకు బిగిస్తున్నామని, ఆ తర్వాత షాపులకు బిగించారని, ఆ తర్వాత ఇళ్లకు కూడా బిగించారని, అదే అదునుగా చూసుకొని ఆరు కిలోమీటర్ల లోపు స్కూల్ కి ప్రైవేట్ సంస్థలు భోజనం వండి వాహనాల ద్వారాప్రయత్నం చేస్తున్నారని, ఈ పథకం వల్ల తెల్లవారుజామున మూడు గంటలకు లేచి వంట చేసి పాత్రలో పెట్టి వాహనాలు ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు అందించే క్రమంలో రుచికరమైన భోజనము లేక ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు బడికి మానుకొని ప్రైవేటు స్కూల్ కి వెళ్లే దానికి అవకాశం ఉందని, ఇది వెంటనే విరమించుకోవాలని విరమించుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద పోరాటాలు చేయవలసి వస్తుందని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుకింగ్ ఏజెన్సీ యూనియన్ అధ్యక్షులు గుంటకాని నాగమ్మ, ఆదిలక్ష్మి, అనంతలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, కాశీ రజిత , రత్తమ్మ, స్కూల్ ఆయా బోగెం చెన్నమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ నాయకులు బ్రహ్మయ్య, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సుబ్రహ్మణ్యం, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కండే బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న ఫిజియోథెరపీ కాలేజీ తొలి గ్రాడ్యుయేషన్ డే ఎమ్మెల్యేకు ఆహ్వానము



కావలి,

కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫిజియోథెరపీ కాలేజీలో డిసెంబర్ 3న జరగనున్న ఫస్ట్ 'గ్రాడ్యుయేషన్ డే "కార్యక్రమానికి ప్రధానఅతిథిగావిచ్చేయ వలసిందిగా కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రతినిధులు ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రాన్ని అందజేసి, విద్యార్థుల తొలి పట్టాభిషేక వేడుకలో పాల్గొనవలసిందిగా కోరారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు కాలేజీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

# ఉప్పరపాలెం, రామకృష్ణాపురం లో బాల్య సంరక్షణ మరియు విద్య ప్రారంభ కార్యక్రమం

## -సి డి పి ఓ, డి మాదవి లతా, సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి



ఉలవపాడు, నవంబర్ :-22

ఉలవపాడు మండల, కరేడు గ్రామం లోని ఉప్పరపాలెం, రామకృష్ణాపురం లో ఇ సి సి ఇ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి బిడ్డ మూడు సంవత్సరాలు నిండి ఉన్నవాళ్ళు అంగన్వాడి కేంద్రాన్ని కచ్చితంగా ఉపయోగించుకోవాలి. అంగన్వాడి కేంద్రంలో ఆట పాటల ద్వారా విద్య మరియు బిడ్డకు శారీరక భాషా సాంఘిక అభివృద్ధి, సంబంధించిన ఆటల పాటలతో చక్కటి విద్య అనేది అంగన్వాడి కేంద్రం నందు జరుగును. ఎంతో చక్కటి మెటీరియల్ బిడ్డకు అందుబాటులో ఉండడం బిడ్డ మైలు రాళ్లు చక్కగా అభివృద్ధి చెందుతాడు. ప్రతి ఒక్కరూ బిడ్డలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలి. మూడు ఆరు సంవత్సరాల బిడ్డలందరికీ ఆధార్ శీల బాగా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు, మరియు తల్లులు పాల్గొన్నారు.